# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 475 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.27.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆద్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ఉచిత పథకాలు - రిజర్వేషన్లు దేశానికి బంధనా?

## ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

విద్యా వైద్యం వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తే ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు

దేశంలో ఉచితం అనేది విద్య వైద్యం మాత్రమే ఉండాలి

రైతుకు గిట్టుబాటు ధర ఉంటే దేశం అభివృద్ధి

ఉచితలతో ప్రజలను సోమరితనం చేస్తున్న ప్రజాప్రతినిధులు

వారి స్వంత స్వార్థం కోసమే ఉచిత పథకాలు

విద్య వైద్యం కోసం పేదరికం వెళ్తున్న దేశ ప్రజలు



**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ( సెప్టెంబర్ 26 ):**

దేశం ఎదుగుదల అంటే కేవలం కాగితంపై రాసిన గణాంకాలు కాదు. ప్రతి ఇంటి పేదరికం తగ్గడం, ప్రతి మనిషి అవకాశాలను పొందడం, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడం, ప్రతి విద్యార్థి జ్ఞానంతో ముందుకు సాగడం ౦ అదే నిజమైన వికాసం. ఈ సందర్భంలోనే ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చనీయాంశమయ్యాయి. ఆయన అభిప్రాయం ప్రకారం ౦ "ఉచిత పథకాలు, రిజర్వేషన్లు ప్రజలను బానిసలుగా తయారుచేస్తున్నాయి. దేశానికి నిజంగా అవసరం ఉన్నది ఉచిత విద్య, ఉచిత వైద్యం. అదే సరిపోతుంది."

రాజ్యాంగ ఉద్దేశ్యం – రిజర్వేషన్ల పునాది

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలోనే రాజ్యాంగం రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. ఉద్దేశ్యం ఒక్కటే ౦ శతాబ్దాలుగా వెనుకబడిన వర్గాలను సమానత్వపు పంథాలోకి తీసుకురావడం. కులం పేరుతో బంధింపబడినవారికి అవకాశాలు కల్పించడం. అంటే ఇది ఒక సామాజిక న్యాయం సాధనం.

వాస్తవ అనుభవం – లక్ష్యం చేరుకున్నామా?

అనేక పరిశోధనలు చెబుతున్నాయి ౦ రిజర్వేషన్ల వలన కొంతమంది విద్యా, ఉద్యోగ అవకాశాలను పొందారు. కానీ అదే సమయంలో సమాజంలో అంతర్–తరగతి అసమానతలు అలాగే మిగిలిపోయాయి.

క్రీమీ లేయర్ సమస్య: రిజర్వేషన్ల ప్రయోజనం నిజంగా అవసరమున్నవారికి కాకుండా, ఇప్పటికే అవకాశాలు పొందిన వారికే ఎక్కువగా వెళ్తోంది.

రాజకీయ వినియోగం:

రిజర్వేషన్లను వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికి ఉపయోగించడం కూడా ఆగలేదు.

ప్రాథమిక అవసరాల నిర్లక్ష్యం: విద్య, ఆరోగ్యం వంటి మౌలిక రంగాల్లో ప్రభుత్వాల శ్రద్ధ తగ్గిపోవడమే జరిగింది.

చుంచు కుమార్ అభిప్రాయం – బానిసలుగా మార్చే వ్యవస్థ?

చుంచు కుమార్ అభిప్రాయం ప్రకారం:

"రిజర్వేషన్లు మనిషిని ఒక ప్రభుత్వ ఉద్యోగానికే పరిమితం చేస్తున్నాయి. మేధస్సు ఉన్నా, ప్రతిభ ఉన్నా, అతనికి ఆలోచన స్వేచ్ఛ ఇవ్వకుండా ఒక కట్టుబాటులో బంధిస్తున్నాయి. ఇలా చేస్తూ సమాజాన్ని ముందుకు నడపకుండా, వెనుకకు లాగుతున్నాయి."

ఇందులో ఒక వాస్తవం ఉంది. దేశం ఎదగాలంటే, ప్రతిభను కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కంట బంధించకూడదు. ప్రతిభను విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి ద్వారా పెంచితేనే నిజమైన వికాసం సాధ్యం అవుతుంది.

ప్రత్యామ్నాయ సూచన – పేద/ధనిక అనే రెండు వర్గాలే సరిపోతాయి

చుంచు కుమార్ ప్రతిపాదన ప్రకారం:

కులం, మతం పక్కన పెట్టాలి.

కేవలం పేద – ధనిక అనే రెండు వర్గాలే ఉండాలి.

ఆధార్/బిపిఎల్ ఆధారంగా పథకాలు ఇవ్వాలి.

ఈ ఆలోచన సరైన దిశలో ఉన్నా, జాగ్రత్తగా అమలు చేయాలి. ఎందుకంటే ప్రభుత్వ డేటాలో తప్పులు, లబ్ధిదారుల ఎంపికలో లోపాలు ఉన్నప్పుడు నిజంగా పేదలు వదిలిపోకుండా చూడాలి.

వేమన, కాళోజి మనకు నేర్పిన దారి

మన సాంస్కృతిక తత్వంలోనే ఈ సమస్యలకు సమాధానం ఉంది.

వేమన చెప్పినట్లుగా:

"గుణములే గనక లేని విద్యగలవాడైతే గుణములేనిది గోపురంబు బలహీనము."

(అర్థం: నిజమైన వికాసం గుణం, జ్ఞానం కలిగినప్పుడేబీ కేవలం కాగితపు అర్హతలతో కాదు.)

కాలోజి చెప్పినట్లుగా:

"బ్రతుకమ్మది పోరాటం, అబద్ధాలపై గెలుపు సత్యంతోనే సాధ్యం."

(అర్థం: న్యాయం కోసం సత్యపథంలో నిలబడి పోరాడితేనే సమాజం ముందుకు వెళ్తుంది.)

ముందడుగు – సమగ్ర మార్గం

1. రిజర్వేషన్లలో సంస్కరణలు – క్రీమీ లేయర్ కఠినంగా అమలు చేసి, నిజంగా వెనుకబడినవారికి మాత్రమే అవకాశాలు ఇవ్వాలి.

2. ఉచిత విద్య – ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ప్రైవేట్ స్థాయిలోనూ పోటీపడగల స్థాయికి చేరాలి.

3. ఉచిత వైద్యం – ప్రతి గ్రామం, ప్రతి బస్తీకి నాణ్యమైన ప్రభుత్వ ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి.

4. నైపుణ్యాభివృద్ధి – యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, కొత్త అవకాశాలు సృష్టించుకునేలా శిక్షణలు ఇవ్వాలి.

5. సామాజిక చైతన్యం – కులం, మతం పక్కన పెట్టి సమానత్వం అనే దిశలో ప్రజల ఆలోచన పెంచాలి.

దేశం బలంగా ఎదగాలంటే ఉచితాలు, రిజర్వేషన్ల బంధనం నుంచి బయటపడాలి. ప్రజల ఎదుగుదలకి ఉచిత విద్య, ఉచిత వైద్యం అనే రెండు శక్తివంతమైన ఆయుధాలే సరిపోతాయి. అదే దేశాన్ని బలంగా నిలబెడుతుంది, సమాజాన్ని సమానంగా చేస్తుంది.

"జ్ఞానం వెలుగిస్తే పేద, ధనిక అనే భేదం చెదిరిపోతుంది. ఆరోగ్యం బలపడితే దేశం దారిద్ర్యపు సంకెలల నుంచి బయటపడుతుంది."

ఇదే ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చెప్పిన సందేశం.










## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

గత నాలుగు రోజులుగా వైద్యం చేయించుకొంటున్నారు. జ్వరం తీవ్రత తగ్గలేదు. దగ్గు ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిపడుతున్నారు. వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో వైద్య పరీక్షలు చేయించుకోనున్నారు. శుక్రవారంరోజు శ్రీపవన్ కల్యాణ్ మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తారు

## అమరావతి : త్వరలో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది.





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వస్తున్నాయి.. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మేం వచ్చాక 125 కంపెనీలు వచ్చాయి.. లక్షల ఉద్యోగాలు వస్తున్నాయి.. పర్యాటక ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జలాశయాలు నిండుగా ఉన్నాయి.. టెంపుల్ టూరిజంను 8 నుంచి 20 శాతానికి పెంచాలనేది లక్ష్యం. పర్యాటకంలో ఇంకా 50 వేల గదులు రావాలి.. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం : సీఎం చంద్రబాబు




# దుర్గమ్మ వారి ఉత్సవ కమిటీలకు వీరాళాలు అందించిన భూక్యా సురేష్ నాయక్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం. ది. 26/09/2025 శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 29, 30, 31 డివిజన్ల లోని దూర్గా మాతా కమిటీల వారికీ ప్రతి విగ్రహానికి 10,000/- రూపాయల చొప్పున 40,000/- రూపాయలు విరాళాలు గా అందించి దుర్గమ్మ తల్లి ఆశిషులు ప్రతి వ ఒక్కరి పై ఉండాలని దుర్గ మాత ను పూజించించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఈ సందర్బంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి.చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, ఎర్రా శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, విజయలక్ష్మి, . రాము, సురేష్ రెడ్డి, గంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ

**-బహుజనుల కోసం బంధుకులు పట్టి..**
**-సమానత్వం కోసం పోరాడిన వీరనారి..**
**-ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : నీలం మధు ముదిరాజ్..**
**-చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..**

పటాన్ చేరు: సెప్టెంబర్ 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ



మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వీరనారి స్మృతికి నివాళులు

**-కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్..**




**రామచంద్రాపురం: సెప్టెంబర్ 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెలువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి నేడు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బలవిహార్ పార్క్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళు లర్పించిన రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్.ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము అని తెలిపిన కార్పొరేటర్. వారితో రజక సంఘం అధ్యక్షులు చాకలి నర్సింహ, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, గారెల్ల శ్రీశైలం,నవీన్ గౌడ్, సామ్రాట్, మల్లేష్, హన్మంతు, రమేష్,ప్రభు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏడ తెరిపి లేకుండ కురుస్తున్న వర్షం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.శు క్రవారం ఉదయం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ నుండి అతి భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ కోరారు వాతావరణం శాఖ తెలిపిన విదంగా శుక్రవారం ఉదయం వర్షాలు కురవడం మొదలైంది కావున ప్రజాలు బయకు వెళ్ళవద్దు అత్యవశరం అయితే కానీ వెళ్ళవద్దు అని ఒక వేల వెళ్లిన గొడుగు వెంట తీసుకుని వెళ్లాలని అయన అన్నారు అలాగే లోతట్టు ప్రాంతం లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతం లో ఉండాలని అయన కోరారు ఎవరైనా పాత ఇళ్లలో ఉంటే అలాంటి వారు సురక్షిత ప్రాంతం లో నివాసం ఉండాలని అలాగే ఎక్కడైనా వరద ఉధృతం ఉంటే వెంటనే సమీపన ఉన్న కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ ప్రజలను కోరారు

# ఈనెల 28 29 తేదీలలో హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరగనున్న టెన్నికైట్ పోటీలు.

**జిల్లా ప్రధాన కార్యదర్శి బి దీప.సి అగ్రేష్. రమేష్ దామోదర్**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ%శీ%.తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.ఎన్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీలలో, హైదరాబాద్ ఎల్బి స్టేడియం ఒలంపిక్ భవన్ దగ్గర జరుగు సీనియర్ టెన్నికాయిట్ పోటీలు మరియు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర టెన్నికైట్ రింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షురాలు బి. దీప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ టెనికైట్ క్రీడలలో ఆసక్తి గలఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట, వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్. సీనియర్, మహిళలు, పురుషులు రాష్ట్రస్థాయి టెన్నికైట్.రింగ్ బాల్ పోటీలలో ఆధార్ కార్డ్, టెన్త్ మెమో,4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొను వారు, 23 సంవత్సరాల లోపు వారు అర్హులని బి .దీప తెలిపారు. క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి, అక్టోబర్ 8 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి టెన్ని కైట్ పోటీలకు పంపుతామని ఆమె తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బి.గోపాలం రిటైర్డ్ పి ఈ టి ని, నియమించినట్లు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాకేష్ అగ్రవాల్, పి.ఎన్. వెంకటేష్ ద్వారా సమాచారం అందినట్లు, బి.గోపాలం తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, టెన్నికాయిట్ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేసి, ఆ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, మెరుగైన శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి పోటీలకు పంపుతానని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు.

# విజయపురి కాలనీలో దోబీ ఘాట్ ఆవరణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలను సమర్పించడం జరిగింది...

**ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు,. ముప్పు శ్రీనివాస్ రెడ్డి**



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 26 ఈరోజు నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీలో దోబీ ఘాట్ ఆవరణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలను సమర్పించడం జరిగింది అన్నం రాజ్ రజక సేవా సంఘం నాగారం అన్నం రాజు నరసింహ రాములు వెంకటేష్ శ్రీనివాస్ గంగయ్య రవికుమార్ హరిబాబు గణేష్ అర్జున్ నరేష్ రజక సోదరులు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పాల్గొనడం జరిగింది..

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ...




**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 26**

చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి,రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రదీప్, ఎ. బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ సేవలను కొనియాడారు. శుభ్రమైన సమాజ నిర్మాణంలో ఆమె కలిగించిన ప్రేరణపై అధికారులు మాట్లాడారు.

# విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా బాడీ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం




**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 26 న్యూస్**

గతంలో విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు ఒక చేయి కోల్పోయి హాస్పటల్లో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడిన శ్రీ అసవత్ బాలాజీ (బాలు) అండ్ మాన్ కి గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా బాడీ తరపున కంపెనీ నాయకుల ఆధ్వర్యంలో కలిసి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి అసోసియేషన్ తరపున ఈరోజు కలిసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది అలాగే వారికి శ్రీ బానోత్ కిషన్ 75 కిలోల బియ్యాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు హర్జి జాటోత్ అజ్మీర శ్రీరాం నాయక్ , కంపెనీ నాయకులు భానోత్ రవి , వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భానోత్ రాజశేఖర్ జిల్లా నాయకులు వాంకుడు తిరుపతి ఏ డి ఈ మూడు సురేష్ భూక్య నాగు డివిజన్ నాయకులు బానోత్ కిషన్ అనిల్ కృష్ణమూర్తి అసోసియేషన్ సభ్యులు గిరిజన అన్మాండ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ఎన్పీడీసీఎల్ ఎస్పీడీసీఎల్ గిరిజన అసోసియేషన్ అధికారులు ఉద్యోగులు మరియు అన్మాండ్ కార్మికులకు మరియు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వరంగల్ జిల్లా తరపున ధన్యవాదాలు

సెప్టెంబర్ 25న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, 138 సెక్షన్ (చెక్ బౌన్స్ కేసులు) లో దోషులుగా తేలిన వారికి Probation of Offenders Act, 1958 వర్తింపజేయవచ్చని స్పష్టంగా పేర్కొన్నది. ఈ తీర్పు చట్టపరంగా ఒక మైలురాయి అయినప్పటికీ, ఫిర్యాదుదారుల దృష్టిలో కొన్ని తీవ్రమైన సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మొదటగా, చెక్ బౌన్స్ కేసులు వ్యాపార లావాదేవీలలో విశ్వాసం, నమ్మకాన్ని కదిలించే అంశం. నిందితులకు శిక్ష రాయితీ ఇస్తే, ఇది 'డబ్బులు చెల్లించకుండా కేసు నుండి తప్పించుకోవచ్చు' అనే తప్పుడు సంకేతం ఇస్తుంది. ఫిర్యాదుదారులు తమ డబ్బును తిరిగి పొందడం కోసం సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతారు. ఇలాంటి సందర్భంలో శిక్షను నిలిపివేయడం complainant కి న్యాయం దూరం చేస్తుంది.

రెండవది, Probation of Offenders Act అసలు ఉద్దేశం తీవ్రమైన నేరాలు కాని వాటిలో మొదటిసారిగా తప్పిదం చేసిన వారికి ఉపశమనం పొందటానికి ఉద్దేశింపబడినది. కానీ చెక్ బౌన్స్ కేసులు చాలాసార్లు పునరావృతమయ్యే వ్యాపార మోసాలుగా మారుతాయి. అలాంటివారికి రాయితీ ఇవ్వడం complainant కి ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా, న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తుంది.

మూడవది, ఈ తీర్పు తర్వాత cheque అనే ఆర్థిక సాధనం బలహీనపడే ప్రమాదం ఉంది. వ్యాపార సమాజం భద్రత తగ్గిపోతుంది. అందువల్ల complainant హక్కులు కాపాడే ప్రత్యేక రక్షణ అవసరం.

మొత్తం మీద ఈ తీర్పు, దోషికి ఉపశమనం ఇస్తూ complainant కి అన్యాయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

వెలమర్తి సంజయ్ కుమార్ ...అడ్వకేట్ – ఖమ్మం

# రెండు రోజులుగా. ఏడ తెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మక్తల్.నియోజకవర్గం.జనసేన పార్టీ ఇంచార్జ్.డాక్టర్.మణికంఠ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ విజ్ఞప్తి చేశారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు, చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు. రైతులు పొలంలో ఉన్న బావుల దగ్గర వెళ్లేటప్పుడు వైర్లను గాని, స్టార్టర్ పెట్టెలను ఎవరు ముట్టుకోవద్దు అలాగే పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం, వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అవసరమైతే తప్ప బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# పటాన్ చేరు సాకి చెరువు ఆవరణలో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి

## చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్.



పటాన్ చేరు: సెప్టెంబర్ 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజంలో ఎప్పటికీ నిలిచిపోతుంది. రైతాంగం, కూలీలు, బలహీన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం. యువతరం ఆమె ఆలోచనలతో ముందుకు సాగితేనే సమాజంలో నిజమైన సమానత్వం, న్యాయం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని చాకలి ఐలమ్మ జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# జీఎస్టీ మేరకు వస్తువుల ధరలు తగ్గించాలి. సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా నియోజకవర్గం.కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రం తగ్గించిన జీఎస్టీలకు తగ్గట్టుగా వ్యాపారులు వస్తువుల ధరలు తగ్గించాలన్నారు.వ్యాపారస్తులు రేట్లు తగ్గించకపోవడం వల్ల ప్రజలంతా నష్టపోయే ప్రమాదం ఉందని మహేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఫలితమే తెలంగాణ రాష్ట్రం


## మత్స్యశాఖ,పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.

వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గార్లతో కలిసి పశు సంవర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, యూత్ అండ్ క్రీడా శాఖ మంత్రి వాటి శ్రీహరి గారు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ ఐలమ్మ వారసులం అని చెప్పడానికి గర్వంగా ఉంది.బడుగు బలహీనర్గాల ప్రజలు అంతా ఐలమ్మ వారసులన్నారు.మంత్రి హోదాలో ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం.పోరాటానికి ప్రతిరూపం అయిన ఐలమ్మకు నా నివాళులు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూ స్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు.దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలై ఆమె నిలిచింది.చాకలి ఐలమ్మ పోరాటం నాటి సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు.నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి మనందరికీ ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచింది.బాంచన్ నీ కాల్ మొక్కుతా అనే పరిస్థితులు ఉన్న సమయంలో ప్రజల చేత బందూకు పట్టించి ఉద్యమ స్ఫూర్తిని నింపి దొర గడీలు బద్దలు కొట్టి గడీలో వెట్టి చాకిరి చేయను వ్యవసాయం చేస్తానని వెట్టి చాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టింది.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పల్లెల్లో దొరపెత్తనానికి వ్యతిరేకంగా ప్రజలు అనేక పోరాటాలు చేశారు.దొరలు గడీలు వదిలి పట్నం పారిపోయే పరిస్థితి తీసుకొచ్చింది. ఐలమ్మ పోరాటమే ఫలితంగా నాడు అనేక మంది రైతులకు సొంత భూమి దక్కిందన్నారు.ఆమె పోరాట పటిమే మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యి మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసే పడేలా చేసింది అన్నారు.ఆమె పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం పాలన చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,కడియం శ్రీహరి, కవంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు - బిజెపి ఆధ్వర్యంలో నిర్వహణ



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం, సెప్టెంబర్ 26: వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ పరిధిలో బిజెపి ఆధ్వర్యంలో జూపల్లి నరేష్ అధ్యక్షతన జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కౌట్ల చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ శీనన్న, బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్యశేఖర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్, మామిడి జంగారెడ్డి, సురేందర్ రెడ్డి, కర్ర వెంకటేశ్వరరావు, వినయ్ రెడ్డి, రమేష్, జూలకంటి అశోక్ గుప్తా, వెంకట చారి, జలీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యకర్తలు కూడా భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతారని పేర్కొన్నారు. స్త్రీ శక్తి కూడా సమాజ మార్పుకు దోహదం చేస్తుందని, ఐలమ్మ పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే, "చాకలి ఐలమ్మ ఆశయాలు సాధిద్దాం", "భారత్ మాతాకీ జై" అంటూ నాయకులు నినదించారు. చివరగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అంతరాష్ట్ర. బైక్ దొంగల.ముఠా అరెస్ట్. నింది తులను రిమాండ్ కు తరలింపు : డి ఎస్పీ నల్లపు లింగయ్య.






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రెహమానియ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసిన బైకు దొంగతనానికి గురైందని బిలాల్ ఉర్ రెహమాన్ ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి లు దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం మక్తల్ శివారులో వాహనాల తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు రెండు షైన్ బైక్. లను తీసుకొని పోతుంటే అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా వారు ఏ1 కుంచీ కోరం ఎల్లప్ప %ం/శీ% ప్రసాద్, వయస్సు 33, మారుతి నగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ చెందిన వ్యక్తి మరియు ఏ2 సన్న దుర్గప్ప అలియాస్ దుర్గేష్ %ం/శీ% గంగప్ప వయస్సు 36 సం.లు ఏ3 షంషుద్దీన్ %ం/శీ% మహమ్మద్ వాజిద్, వయస్సు 28 సం.లు, బైక్ మెకానిక్, బసవేశ్వర్ నగర్, సోలాపూర్, యాద్గిరి, కర్ణాటక. వీరు రాత్రి వేళలో ఇంటిముందలో ఉన్న బైకులను తాళాలు విరగొట్టి ఈజీగా బైకులను దొంగతనం చేసి %ూ%3 ద్వారా బైకులను అమ్మి డబ్బు సంపాదించేవారు. వీరు బ్లాక్ కలర్ షైన్ బండ్లను ఎక్కువగా దొంగతనలు చేశారు అని, వీరు మక్తల్, మరికల్, కృష్ణా, ఐజ, సైఫాబాద్, హైదరాబాదు లో పలు బైకులు దొంగతనం చేశారని ఒప్పుకున్నారు అని వారి వద్ద నుండి 05 షైన్ బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ సుమారు 04 లక్షలు ఉంటుందని అట్టి బైక్లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. అలాగే ప్రజలు రాత్రి వేళ్లలో తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్కు చేయడంతో పాటు డబల్ లాక్స్ సిస్టం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ ఎస్సై నవీద్ మరియు క్రైమ్ పోలీసులు ఏ ఎస్ ఐ. శంకరయ్య, పిసి లు అశోక్, శ్రీకాంత్, శశిధర్, భరత్, సంపత్ లను అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని డిఎస్పి తెలిపారు.

# నాగారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు: 'ఎలిఫెంట్ ఎన్క్లేవ్ ఎక్స్టెండ్'లో బిల్డర్ల ఇష్టారాజ్యం!

## నియమ నిబంధనలను తుంగలో తొక్కి నాసిరకం పనులు, టాక్స్ ఎగవేతపై స్థానికుల ఆగ్రహం









నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 26

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమకుంట శివారు ప్రాంతం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఎలిఫెంట్ ఎన్క్లేవ్ ఎక్స్టెండ్ వెంచర్‌లో కొందరు బిల్డర్లు ఏకంగా ప్రభుత్వ నియమ నిబంధనలనే తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీస సెట్‌బ్యాక్‌లు పాటించకుండా, రోడ్లపైకి రాంపులు, మెట్లు కడుతూ ఇష్టానుసారం నిర్మాణాలు సాగిస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.

'అసలు వీరు బిల్డర్లేనా?'– ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రజలు

గతంలో మేస్త్రీలుగా పనిచేసిన కొందరు వ్యక్తులు, ఇప్పుడు తామే బిల్డర్లమని చెప్పుకుంటూ ఎలాంటి విద్యా అర్హతలు లేకుండానే పక్కా నిర్మాణదారులుగా చలామణి అవుతుండటం స్థానికుల్లో ఆందోళన రేపుతోంది. "ఇలాంటి వ్యక్తులకు మున్సిపాలిటీలో రిజిస్ట్రేషన్ ఉందా? టీఎస్ రేరా లో పేరు నమోదైందా?" అని ప్రశ్నిస్తూ ప్రజలు అధికారుల తీరుపై నిలదీస్తున్నారు.

ప్రజల ప్రధాన ఆరోపణలు ఇవే:

నాసిరకం నిర్మాణాలు: ఇళ్ల నిర్మాణంలో వాడాల్సిన ఇటుకలు, సిమెంట్ వంటి మెటీరియల్‌లో కల్తీ చేస్తూ, నాణ్యతలేని, ప్రమాదకర కట్టడాలు కడుతున్నారు.

అక్రమ లాభాలు, టాక్స్ ఎగవేత: కస్టమర్లను ఇళ్లలో పెట్టి హౌసింగ్ లోన్లు ఇప్పించి, ఆ లోన్ మొత్తాన్ని నేరుగా నగదు రూపంలో తీసుకుంటున్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు (టాక్స్‌లు) ఎగవేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారం: స్థానిక మున్సిపాలిటీలో కానీ, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ లో కానీ ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండానే బిల్డర్ల పేరుతో వ్యాపారం సాగిస్తున్నారు.

అధికారుల మౌనంపై అనుమానాలు

"ఇలాంటి అక్రమ బిల్డర్లకు ఎందుకు ఇన్స్పెక్షన్లు లేవు? క్వాలిటీ చెకింగ్ ఉండదా? నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు పెరిగిపోతున్నాయనే అనుమానం ప్రజల్లో బలపడుతోంది.

వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు!

ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా అక్రమంగా సంపాదిస్తున్న, అర్హతలేని ఈ బిల్డర్లపై మున్సిపల్ అధికారులు, ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు స్పష్టంగా హెచ్చరించారు. ఈ అంశంపై మున్సిపల్ అధికారుల వివరణ ఏ విధంగా ఉంటుందో చూడాలి.

# భద్రత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు..సమాజంలోని ప్రతి ఒక్కరి కర్తవ్యం: కొత్తగూడెం ఎస్పీ అబ్దుల్ రెహమాన్


## ట్రాఫిక్ నిర్వహణలో విద్యార్థుల పాత్ర ముఖ్యం



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు అద్వర్యంలో ట్రాఫిక్ భద్రత నిర్వహణ పై శనివారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. భద్రత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు..సమాజంలోని ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు.ఈ క్రమంలో పిల్లల భాగస్వామ్యం ఒక కొత్త మార్గాన్ని సృష్టిస్తోంది.జీబ్రా క్రాసింగ్ వాడటం,హెల్మెట్ ధరించడం,సిగ్నల్స్ పాటించడం వంటి ట్రాఫిక్ నిబంధనలు వారు ఆచరిస్తే,తల్లిదండ్రులు,పెద్దలు కూడా వాటిని అనుసరించేలా వారి నిర్దోషిత,నిజాయితీతో చెప్పే మాటలు పెద్దల మనసులను కూడా మార్చగలవని అన్నారు. నేటి పిల్లలను రేపటి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుదాం ఎందుకంటే సురక్షిత రహదారులు సురక్షిత అలవాట్లతోనే మొదలవుతాయి. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ మరియు పోలీసులు కాలేజ్ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులను ట్రాఫిక్ అవగాహన కల్పించడం బాగుందని సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ కొత్త దిశ..పిల్లల శక్తిని వినియోగించడం.. ప్రమాదాలను తగ్గించడంలోనే కాకుండా, బాధ్యతాయుతమైన సంస్కృతిని నిర్మించడంలోనూ సహాయపడుతోంది.పిల్లలు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, ప్రజలందరూ కలసి ముందుకు వస్తే సురక్షితమైన రహదారులు,ప్రకాశవంతమైన భవిష్యత్తు మనకందుతుంది. ఈ కార్యక్రమంలో 3 టౌన్ సి ఐ శివ ప్రసాద్,1 టౌన్ సి ఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్, హెచ్ సిఅహమ్మద్ పాషా,ట్రాఫిక్ పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఖాతాల్లో రూ.10వేలు ఎన్నికల వేళ బిహార్ బొనాంజా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది (Bihar elections 2025). ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది.

# ఆంధ్రా యూనివర్సిటీకి సెలవులు ప్రకటించిన మేనేజ్‌మంట్

## రేపటి నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలవులు



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఒక రోజు ముందే నుండే హాలిడేస్.

# 4 డిగ్రీలు 3 పీజీలు ఓ జీవిత ఖైదీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26 జైల్లో ఉంటూనే ఓ జీవిత ఖైదీ నాలుగు డిగ్రీలు, మూడు పీజీలు పూర్తి చేశాడు. తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా మార్కులు సాధించిన అతడు బంగారు పతకం, బుక్‌ప్రైజ్ అవార్డు అందుకోబోతున్నాడు.


# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ఆ వీరనారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి , నాయకుడు రోహిన్ రెడ్డి తో కలిసి నివాళులర్పించారు.

# అమరావతి సమీపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించనున్న ఏపీ ప్రభుత్వం



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

300 అడుగుల నీరుకొండ కొండపై (మొత్తం 600 అడుగులు) 100 అడుగుల బేస్‌పై 200 అడుగుల విగ్రహం. బేస్‌లో మ్యూజియం, మినీ-థియేటర్ కన్వెన్షన్ సెంటర్ ఉండేలా నిర్మాణం. యాక్సెస్ కోసం ఎస్కలేటర్లు / లిఫ్ట్‌లు. డి పి ఆర్ టెండర్లు ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం.

# ‘ఓజీ’పై అంబటి యూటర్న్.. నిన్న ప్రశంస, నేడు విమర్శ!

**విడుదలకు ముందు బ్లాక్‌బస్టర్ అంటూ ప్రశంసల వర్షం**

**రిలీజ్ తర్వాత ‘దండగ’ అంటూ విమర్శనాస్త్రాలు**

**అంబటి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహంతో పవన్ ఫ్యాన్స్**

**సోషల్ మీడియాలో పొలిటికల్ హీట్ పెంచిన ‘ఓజీ’ వివాదం**




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ చిత్రం చుట్టూ ఇప్పుడు రాజకీయ రచ్చ మొదలైంది. ఈ సినిమాపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కేవలం 24 గంటల వ్యవధిలో తన అభిప్రాయాన్ని పూర్తిగా మార్చుకోవడం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. సినిమా ఫలితం కంటే ఆయన చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

సినిమా విడుదలకు ముందు, రాజకీయ ప్రత్యర్థి అయినప్పటికీ పవన్ కల్యాణ్ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అంబటి ఒక వీడియో సందేశం విడుదల చేశారు. “పవన్ ఈసారి కసితో పనిచేశాడు. దర్శకుడు సుజీత్, నిర్మాత దానయ్య పట్టుదల గొప్పది. వారి కష్టం ఫలించాలి. ఓజీ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది” అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో జనసైనికులు సైతం ఆశ్చర్యపోతూనే ఆయన్ను అభినందించారు.

అయితే, సినిమా విడుదలైన కొన్ని గంటలకే అంబటి రాంబాబు తన మాట మార్చారు. బుధవారం రాత్రి చేసిన మరో ట్వీట్‌లో సినిమా ఫలితంపై పెదవి విరిచారు. “ప్రత్యర్థి అయినా పవన్ సినిమా ఆడాలని నా ఆరాటమే కానీ ఫలితం మాత్రం శూన్యం. దానయ్యా… దండగ పడ్డావయ్యా!” అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

అంబటి రాంబాబు యూటర్న్‌పై పవన్ కల్యాణ్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. “మీ నుంచి ఇదే ఊహించాం. నిన్న బ్లాక్‌బస్టర్ అని నమ్మిన మీరే, ఈరోజు ఇలా మాట్లాడటంలోనే మీ కపటత్వం తెలుస్తోంది” అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వ్యవహారంతో ‘ఓజీ’ సినిమా చుట్టూ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

ఇక ‘ఓజీ’ సినిమా విషయానికొస్తే, సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాకు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. పవన్ అభిమానులు సినిమాను ఆస్వాదిస్తుండగా, కొందరు మాత్రం పెదవి విరుస్తున్నారు. ఏదేమైనా, సినిమా ఫలితం కన్నా అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలే ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ముఖ్యమంత్రి చేతులమీదుగా నియామక ఉత్తర్వుల అందజేత

## బి. శివధర్ రెడ్డి తెలంగాణ డీజీపీగా నియమితులు

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బి. శివధర్ రెడ్డిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో ఒక ముఖ్యమైన పరిణామంగా పరిగణించబడుతోంది.

ఉత్తర్వులు వెలువడిన తర్వాత, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తన కార్యాలయంలో శివధర్ రెడ్డి కి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) కె. రామకృష్ణా రావు కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డికి అభినందనలు తెలియజేసి “ఆయన నాయకత్వంలో తెలంగాణ పోలీస్ శాఖ మరింత సమర్థంగా పని చేస్తుందని, ప్రజల భద్రతా పరిరక్షణలో కొత్త స్థాయికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను” అని పేర్కొన్నారు.

డీజీపీ హోదా ప్రాముఖ్యత

డీజీపీ హోదా రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో అత్యున్నత స్థానం. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖను సమన్వయపరచడం, నేరాల నివారణ, చట్టవ్యవస్థ పరిరక్షణ, పోలీస్ సిబ్బంది నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వంటి కీలక బాధ్యతలు ఆయనపై ఉంటాయి.

ప్రభుత్వం ఆశలు - ఎదురున్న సవాళ్లు

పోలీస్ శాఖలో అనేక కీలక పదవులలో అనుభవం సంపాదించిన శివధర్ రెడ్డి డీజీపీగా రాష్ట్రానికి మరింత



సేవలు అందిస్తారని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల వ్యాప్తి, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల భద్రత వంటి కీలక రంగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉన్నదని, ఈ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం ఆయనకు ఉందని భావిస్తున్నారు.

# రాష్టంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 26 పలు జిల్లాల్లో ఈరోజు, రేపు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ఆయా జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రమాదకర పరిస్థితులు ఉన్న చోట ముందస్తు హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తంగా ఉంచాలని, భారీగా నీరు




చేరే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకునేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి సూచించారు.

# అమరావతి : 2026 ఆగస్టు నాటికి విశాఖ విమానాశ్రయం పూర్తి చేస్తాం.. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తున్నాం.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 26 ప్రపంచంలోనే నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళిక.. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3 లక్షల మంది పనిచేస్తున్నారు. లాజిస్టిక్స్‌లో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం.. లాజిస్టిక్స్ యూనివర్సిటీ నిర్మించాలని ఆలోచిస్తున్నాం. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం.. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు.. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం. వైసీపీ పాలనలో పరిశ్రమల



యజమానులను బెదిరించి పంపేశారు.. వైసీపీ పాలనలో పెట్టుబడిదారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది.వైసీపీ హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం సీఎం చంద్రబాబు

# శాసన సభలో ఆమోదం పొందిన 7 చట్టాలను ఆమోదించిన శాసన మండలి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 26 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025 కు శాసన మండలి ఆమోదం. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025 కు శాసన మండలి ఆమోదం. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల సవరణ బిల్లు -2025 కు శాసన మండలి ఆమోదం. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనమల రెండో సవరణ బిల్లు - 2025 కు శాసన మండలి ఆమోదం. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మూడో సవరణ బిల్లు 2025 కు శాసన మండలి




ఆమోదం. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల నాలుగో సవరణ బిల్లు -2025 కు శాసన మండలి ఆమోదం.ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025 కు శాసన మండలి ఆమోదం.

# స్వర్ణాంధ్రలో ఎన్‌సిసి ఎన్‌రోల్మెంట్

నరసాపురం : స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో 7(ఎ) నావెల్ యూనిట్ వారి ఎన్‌సిసి ఎన్‌రోల్మెంట్ 2025 సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. లెఫ్టినెంట్ కమాండర్ చిట్టి రోహిత్ కుమార్(సిఒ) అధ్యక్షతన విద్యార్థులకు శరీర దారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు ముఖాముఖి ద్వారా నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా 18 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని లెఫ్టినెంట్ కమాండర్ చిట్టి రోహిత్ కుమార్ తెలియజేశారు.

## లిక్కర్ స్కాం కేసులో 8 మంది నిందితులను ఏసిబి కోర్టులో హాజరు పరిచిన సిట్ అధికారులు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

లిక్కర్ కేసులో రిమాండ్ ముగియడంతో కోర్టుకు తరలింపు. 8 మంది నిందితులకు వచ్చే నెల 6వ తేదీ రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు. 8 మంది నిందితులు రాజ్ కేసిరెడ్డి,మిథున్ రెడ్డి,సజ్జల శ్రీధర్ రెడ్డి,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చాణక్య,బాలాజీ కుమార్ యాదవ్, నవీన్,లను కోర్టు లో హాజరు పరచిన సిట్ అధికారులు.

## యూపీ, రాజస్థాన్‌లో ప్రధాని మోదీ పర్యటన



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

రాజస్థాన్ బన్స్‌వారాలో రూ. 1,22,100 కోట్లవిలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనలు విద్యుత్, క్లీన్ ఎనర్జీ, ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించనున్న మోదీ రాజస్థాన్ అణు విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్న మోదీ రాజస్థాన్‌లో మూడు రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనకు హాజరుకానున్న మోదీ

## పొట్టలో 29 స్పూన్లు ఏంటీ గురూ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

కుటుంబంపై కోపంతో ఓ యువకుడు చెంచాలు, బ్రెష్లు మింగిన ఘటన ఉత్తరప్రదేశ్లో చోటుచేసుకుంది. తనకు ఇష్టం లేకున్నా డీ-అడిక్షన్ సెంటర్లో చేర్పించినందుకు అతడు ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఇటీవల అతడికి కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు. ఎక్స్-రే, స్కానింగ్ రిపోర్టులు చూసి వైద్యులు కంగుతిన్నారు. సర్జరీ చేసి 29 స్పూన్లు, 19 బ్రష్లతోపాటు రెండు పెన్నులనూ బయటకు తీశారు.

## తిరుమల సోషల్ మీడియాలో దుష్ప్రచారాలపై టీటీడీ ఫోకస్.




**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

ఫోకస్ అకౌంట్‌ను ప్రారంభించిన టీటీడీ. తిరుమలపై సోషల్‌మీడియాలో దుష్ప్రచారాలు అరికట్టేందుకు టెక్నాలజీ ద్వారా టీటీడీ విజిలెన్స్ పటిష్ట చర్యలు. టిటిడితో భక్తులు వాస్తవాలు తెలుసుకునే అవకాశం. అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు టీటీడీ బోర్డు నిర్ణయం. సోషల్ మీడియాపై టీటీడీ విజిలెన్స్, పోలీసుల నిరంతర నిఘా.

## జగన్ అక్రమాస్తుల కేసు: రూ. 793 కోట్ల దాల్మియా ఆస్తుల జప్తును సమర్థించిన అథారిటీ

**జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ రూ.793 కోట్ల ఆస్తుల జప్తును సమర్థించిన అడ్జుకేటింగ్ అథారిటీ ఈడీ చర్యను సవాల్ చేసిన దాల్మియా అభ్యర్థన తిరస్కరణ**




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

వైసీపీ అధినేత జగన్ కు సంబంధించిన అక్రమాస్తుల కేసులో ప్రముఖ సిమెంట్ సంస్థ దాల్మియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన రూ.793 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేయడాన్ని అడ్జుకేటింగ్ అథారిటీ సమర్థించింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో దాల్మియా సిమెంట్స్‌కు కడప జిల్లాలో 407 హెక్టార్ల సున్నపురాయి గనులను ప్రభుత్వం లీజుకు కేటాయించింది. అందుకు ప్రతిఫలంగా ఆ సంస్థ, జగన్‌కు చెందిన కంపెనీలలో భారీగా పెట్టుబడులు పెట్టిందని, ఇది క్విడ్ ప్రో కో కిందకు వస్తుందని సీబీఐ తన చార్జిషీట్లలో ఆరోపించింది. ఈ లావాదేవీల ద్వారా మనీలాండరింగ్ జరిగిందనే అభియోగాలపై ఈడీ కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కేసు విచారణలో భాగంగా ఈడీ, ఈ ఏడాది మార్చి 31న దాల్మియా సిమెంట్స్‌కు చెందిన రూ.793 కోట్ల ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇందులో రూ.377.26 కోట్ల విలువైన భూములు కూడా ఉన్నాయి. ఈడీ చర్యను సవాల్ చేస్తూ దాల్మియా సంస్థ అడ్జుకేటింగ్ అథారిటీని ఆశ్రయించింది. కేసును లోతుగా పరిశీలించిన అథారిటీ, ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ జప్తును ఖరారు చేస్తూ తుది నిర్ణయం ప్రకటించింది. కాగా, అథారిటీ తీర్పు తమ వ్యాపార కార్యకలాపాలపై, ఆర్థిక లావాదేవీలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని దాల్మియా సిమెంట్స్ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఒక ప్రకటనలో తెలియజేసింది.

## విద్యార్థుల ఆందోళనతో అట్టుడుకుతున్న ఏయూ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

ఆంధ్ర యూనివర్సిటీలో రిజిస్టార్ ఆఫీస్ వద్ద విద్యార్థుల ఆందోళన. ఆంధ్ర యూనివర్సిటీ వీసీ చాంబర్ల ముట్టడించిన విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు కనీస వసతులు కల్పన చేయాలని డిమాండ్.. వీసీ జిపి రాజశేఖర్ రాజీనామా చేయాలని డిమాండ్.. నిన్న అస్వస్థతకు గురై మృతిచెందిన బీఈడీ విద్యార్థి మణికంఠ.

## అనంతపురం జిల్లాలో విషాదం..





**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

వేడి పాలలో పడి చిన్నారి అక్షిత మృతి.. బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులో ఘటన.. పాఠశాలలో పనిచేస్తున్న అక్షిత తల్లి కృష్ణవేణి.. విద్యార్థుల కోసం వేడిచేసిన పాలలో పడి చిన్నారి మృతి

## రేపు దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ చేతుల మీదుగా బి ఎస్.ఎన్.ఎల్.4జీ సేవలు ప్రారంభంలిరేపు దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్4జీ సేవలు ప్రారంభం

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్, స్వదేశీ 4జీ సేవలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. 4జీ సేవలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. శనివారం (సెప్టెంబర్ 27న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ఈ సేవలు ప్రారంభం కానున్నాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తుండడం విశేషం. ఇది క్లౌడ్ ఆధారిత నెట్‌వర్క్ అని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు 5జీకి సులువుగా అప్‌గ్రేడ్ అవ్వొచ్చని టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. సెప్టెంబర్ 27న బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను దేశవ్యాప్తంగా సుమారు 98 వేల సైట్లలో అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి వివరించారు. పలు రాష్ట్రాల్లో ఒకేసారి ప్రారంభోత్సవం జరగనుందని చెప్పారు. ప్రధాని మోదీ ఒడిశాలోని జార్సుగుడా నుంచి ఈ నెట్‌వర్క్‌ను ఆవిష్కరించనున్నారని తెలిపారు. గువాహటిలో జరిగే కార్యక్రమంలో మంత్రి సింధియా పాల్గొననున్నారు.




## ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్

**ఉద్యోగుల పండుగ అడ్వాన్స్ డిమాండ్**

**"శ్రమిస్తాం కానీ పండుగ మాకు ఎందుకు లేదు?"**

**ఏఐటీయూసీ గళమెత్తింది**

**వరంగల్ ప్రతినిధి న్యూస్**

( సెప్టెంబర్ 26): దసరా పండుగ దరిదాపుల్లోకి రాగా, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. లక్షల రూపాయల జీతాలు పొందుతున్న పర్మినెంట్ ఉద్యోగులకు రూ.25 వేల అడ్వాన్స్ మంజూరు చేస్తున్న ప్రభుత్వం, పక్కనే పని చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిని విస్మరించడం సరికాదని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ తీవ్రంగా ప్రశ్నించారు.

ఈ మేరకు డి.ఎం./ హెచ్.ఓ. కార్యాలయంలో సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేష్ ఖన్నా మాట్లాడుతూ పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికీ రూ.50 వేల వరకు ఇవ్వాలని కోరుతున్నామని, కానీ అదే సమయంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకూ కనీసం రూ.20 వేల పండుగ అడ్వాన్స్ తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. "ప్రతి సంవత్సరం పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా శ్రమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడే కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం ఎందుకు పక్కన పెడుతోంది? వారికి కూడా పండుగ ఉండదా?" అంటూ ప్రశ్నించారు.అలాగే ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న డైస్, రేడియాలజిస్ట్ వంటి సిబ్బందికి కూడా నూతన జీఓ ప్రకారం కాకుండా పాత జీఓ ఆధారంగా పిఆర్సి కలిపి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ పటేల్, జిల్లా అధ్యక్షుడు జన్ను కోర్నల్ తదితరులు పాల్గొన్నారు.క్రమబద్ధమైన వేతనాలు, పండుగ సౌకర్యాలు లేకుండా కష్టపడుతున్న ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఏఐటీయూసీ నినదించిన ఈ డిమాండ్, ప్రభుత్వ వైఖరిపై మరోసారి ప్రశ్నల వర్షం కురిపిస్తోంది.

## ప్రభుత్వ వాహనం అని స్టిక్కర్ వేసి గంజాయి తరలిస్తున్న స్మగ్లర్ ముఠా



**కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

కాకినాడలో టోల్ గేట్ సిబ్బందిని ఢీకొడుతూ వెళ్లిన కారు గంజాయి తరలిస్తున్న ముఠాగా అనుమానిస్తున్న పోలీసులు ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని రాసి ఉన్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇన్నోవా వాహనం ఏపీలో విజయనగరం నుండి రాజమండ్రి వైపు ప్రయాణిస్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాహనంలో డ్రగ్స్ తరలిస్తున్నారని అనుమానంతో కాకినాడ జిల్లా రామవరం టోల్ ప్లాజా వద్ద ఆపేందుకు ప్రయత్నించిన జగ్గంపేటకు చెందిన పోలీస్ అధికారి పోలీసులను చూసి టోల్ గేట్ సిబ్బందిని ఢీకొడుతూ దూసుకెళ్లిన కారు కారులో పోలీస్ యూనిఫారం ఉందని, పోలీస్ అధికారికి చెందిన వాహనంగా అనుమానిస్తున్న అధికారులు తప్పించుకున్న వాహనం కోసం గాలిస్తున్న ఏపీ పోలీసులు.

## ఘనంగా చిలకమర్తి జయంతి

వీరవాసరం : జాతీయ కవి, కళాప్రపూర్ణ, స్వాతంత్ర సమరయోధుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం 158వ జయంతి వీరవాసరం కళాపరిషత్, కాపు సర్వీస్ క్లబ్, కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుండా రామకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిజెపి నాయకులు పాకా సత్యనారాయణ చిలకమర్తి విగ్రహానికి పూలదండలు వేసి ఆయన కీర్తిని చాటి చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుగ్రహీత, తెలుగు పండితుడు పంపన సాయిబాబా, తెలుగు పండితుడు మంకు శ్రీను, విగ్రహదాత విశ్రాంతి గ్రంథాలయ అధ్యాపకుడు వలవల రామకృష్ణలను ఘనంగా సన్మానించారు. విగ్రహదాత చిలకమర్తి జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. కాపు సర్వీస్ క్లబ్, వనిత క్లబ్ తరపున 100 దుప్పట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగా నరసింహారావు, జవ్వాది దశరథి శ్రీనివాస్, యర్రంశెట్టి వెంకటరత్నం, కె.సూర్యనారాయణ, గోదాసి రాంబాబు, గ్రంధి రామానుజరావు, పాల ఆంజనేయులు, వనిత క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ బి.లక్ష్మి కళ్యాణి పాల్గొన్నారు. తణుకు : భావ స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చిన పాత్రికేయుడు, దేశభక్తుడు చిలకమర్తి అని సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కరరావు అన్నారు. శుక్రవారం సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రాంగణంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం జయంతి ఘనంగా నిర్వహించారు.

# 'ఐఎంఎస్' అవకతవకల పై చర్యలకు డిమాండ్

**-ప్రభుత్వానికి ఘాటుగా హెచ్చరిక**
**-'తెలంగాణ బిసి సంక్షేమ సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, పెరుమాండ్ల కిషోర్'**




**సంగారెడ్డి: సెప్టెంబర్ 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఐఎంఎస్ ఫ్యామిలీ వెల్ఫేర్ జేడీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు కలసి చేసిన అవకతవకల పై తగిన చర్యలు తీసుకోవాలని 'తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ -ఈఎస్ఐ' వారు అభ్యర్థించిన విషయాన్ని 'తెలంగాణ బిసి సంక్షేమ సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, పెరుమాండ్ల కిషోర్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ శుక్రవారం నాడు సంగారెడ్డి ఐబి ప్రాంగణంలో 'బీసీ జన సంక్షేమ కార్యక్రమాలలో' పాల్గొన్న క్రమంలో అక్కడ అందుబాటులో వున్న పాత్రికేయులతో కలసి ముచ్చటించారు. 'తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ - ఈఎస్ఐ' ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు కలసి తేదీ. 08-08-2025 నాడు 'ప్రిన్సిపాల్ సెక్రటరీ మినిస్టర్ అఫ్ లేబర్, ఎంప్లొయ్మెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, తెలంగాణ ప్రభుత్వం' వారికి అభ్యర్థన పత్రం అందజేసిన విషయం తెలియజేశారు. ఐఎంఎస్ విభాగంలో తీవ్రమైన అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. ఉద్యోగ సంఘాలు, వైద్యులు, కార్మిక సంఘాల ఆరోపణల ప్రకారం డా. ఎ. లెనిన్ (జేడీ, ఫ్యామిలీ వెల్ఫేర్) తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాసరావులు ఇద్దరూ కలసి నిధుల దుర్వినియోగం, పదోన్నతులు, బదిలీలలో లోపాలు, ఆర్టిఐ దరఖాస్తులను నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డ ఆరోపణలను వారు గుర్తు చేశారు. ప్రభుత్వం జి.ఓ.నెం.379 (06.08.2019) ప్రకారం రాష్ట్రంలోని ఐఎంఎస్ సంస్థల కొనుగోలు, సరఫరాలు, చెల్లింపులు, ధన్వంతరి పథకం, బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ కోసం నియమించిన నోడల్ అధికారులను కూడా డా. లెనిన్ మార్చి 2025లో బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏకపక్షంగా తొలగించినట్లు వచ్చిన ఆరోపణల పై తగిన చర్యలు తీసుకుంటారని వారు ఆశించారు. దీని వలన ఆసుపత్రులు, డిస్పెన్సరీల పనితీరు దెబ్బతిన్నదని, లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయని యూనియన్లు ఆరోపిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని, ఇద్దరు అధికారులను పదవులనుండి తప్పించి, నిష్పాక్షిక విచారణ జరపాలని సంఘాలు డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తావించిన ఈ అవకతవకలపై తాను సైతం సంబంధిత కార్మిక శాఖ మంత్రి, వివేక్ వెంకటస్వామి కు తేదీ. 23-09-2025 నాడు పిర్యాదు చేసానని తెలియజేస్తూ, బాధితులకు న్యాయం జరగాలని ఆశాభావం వ్యక్తం చేసారు. బాధితులకు న్యాయం జరగని సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చెపటుతామని 'తెలంగాణ బిసి సంక్షేమ సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, పెరుమాండ్ల కిషోర్' ప్రభుత్వానికి ఘాటుగా హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం కేసీఆర్

**ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య**
**కార్యకర్తలను అప్రమత్తం చేసి ఓటర్లలో అవగాహన కల్పించాలన్న కేసీఆర్**
**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్న కేసీఆర్**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.

# హైకోర్టులో ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు ఊరట




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26 జస్టిస్ ఘోష్ నివేదిక పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా స్మితాపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశం

# అందరిచూపు ఆ జీవో వైపు బీసీ రిజర్వేషన్లపై నేడు రానున్న క్లారిటీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 26 తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నేడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. సీఎం రేవంత్ శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం కానున్నారు.బి ఆ శాఖ మంత్రి సీతక్క, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ సృజనలు ఈ మీటింగ్‌లో పాల్గొనన్నారు. స్థానిక ఎన్నికలను ఈనెల 30లోగా నిర్వహించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో మరింత టైం ఇవ్వాలని ప్రభుత్వం కోరనున్నట్టు సమాచారం. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పైనా ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది. నేటితో స్థానిక ఎన్నికలపై క్లారిటీ రానుంది. బీసీ





రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తర్వాత రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవో జారీపైనా నేడు సీఎం స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారులు రిజర్వేషన్ల జాబితాను సిద్ధం చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు జీవో ఇవ్వగానే జిల్లా అధికారులు రిజర్వేషన్ల జాబితాను అధికారికంగా ప్రకటించనున్నారు.

# పవిత్ర గంగకుపెనుముప్పు 1300 ఏళ్ల తర్వాత ఎండిపోతోంది

**ఐఐటీ గాంధీనగర్, యూనివర్శిటీ ఆఫ్ అరిజోనా పరిశోధకుల వెల్లడి**

న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26 ప్రపంచంలోనే అతిపెద్ద నదీ పరీవాహక ప్రాంతాల్లో ఒకటైన గంగా నది ప్రవాహం గత 1300 ఏళ్లలో ఎన్నడూ లేనంత వేగంగా తగ్గిపోతున్నట్లు ఐఐటీ గాంధీనగర్, యూనివర్శిటీ ఆఫ్ అరిజోనా పరిశోధకుల తాజా అధ్యయనంలో తేలింది. సుమారు 60 కోట్ల మందికి జీవనాధారం, భారతదేశ జీడీపీలో 40% వాటా ఉన్న ఈ నదీ ప్రవాహం 1990ల నుంచి అనూహ్యంగా క్షీణిస్తోంది. పరిశోధకులు ట్రీ-రింగ్ రికార్డులను ఉపయోగించి క్రీ.శ. 700 నాటి ప్రవాహ రికార్డులను సిద్ధం చేశారు. 1991 నుంచి 2020 మధ్య కాలంలో ఈ పరీవాహక ప్రాంతంలో నాలుగు నుంచి ఏడేళ్ల కరువులు తరచుగా సంభవించాయని, ముఖ్యంగా 2004-2010 కరువు గత 1,300 ఏళ్లలో అత్యంత తీవ్రమైనదని అధ్యయనం పేర్కొంది. 16వ శతాబ్దంలో వచ్చిన తీవ్రమైన కరువుతో పోలిస్తే,



1990ల తర్వాత సంభవించిన ప్రవాహం తగ్గింపు 76% అధికమని తేలింది. దీనికి రుతుపవనాలు బలహీనపడడం, వేగంగా వేడెక్కుతున్న హిందూ మహాసముద్రం, భూగర్భ జలాల అధిక వినియోగం, భూ వినియోగంలో మానవచోదక మార్పులే కారణాలని పరిశోధకులు స్పష్టం చేశారు. నీటి నిర్వహణలో అనుకూల మార్పులు చేయకపోతే, ఈ పరిస్థితి గంగా పరీవాహక ప్రజల జీవనాన్ని, వ్యవసాయాన్ని, బంగాళాఖాతంలోని సముద్ర పర్యావరణ వ్యవస్థను కూడా ప్రమాదంలో పడేస్తుందని అధ్యయనం హెచ్చరించింది.

# ఆ ప్రొఫెసర్ ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చాను. చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

**తన రాజకీయ గురువు ప్రొఫెసర్ డీఎల్ నారాయణ అని వెల్లడించిన చంద్రబాబు**
**రాజకీయాల్లోకి రావాలని ఆయనే తనను ప్రోత్సహించారని వ్యాఖ్య**
**తాను పెద్దగా చదువుకునేవాడిని కాదని, ఐఏఎస్ చదివే ఓపిక లేదని వెల్లడి**
**విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించాలని ఉపాధ్యాయులకు సూచన**
**ఇప్పుడు కావాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ అని స్పష్టం చేసిన సీఎం**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 26**

తన రాజకీయ ప్రవేశానికి, ఉన్నత స్థాయికి ఎదగడానికి తన గురువు, ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ కారణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తాను విద్యార్థి దశలో పెద్దగా చదివేవాడిని కాదని, కానీ తనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించి, ప్రోత్సహించింది ఆయనేనని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో డీఎస్సీ ర్యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన జంధ్యాల అంజని అనే అభ్యర్థిని టెట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)లో రెండో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రిని ఉద్దేశించి "మీ నాయకత్వ ప్రయాణంలో మిమ్మల్ని ప్రభావితం చేసిన ఉపాధ్యాయుడి గురించి చెప్పగలరా?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ "నేను ఎస్వీ యూనివర్సిటీలో ఎంఏ ఎకనామిక్స్ చదివాను. అప్పట్లో మాకు డీఎల్ నారాయణ అనే ప్రొఫెసర్ ఉండేవారు. నేను పెద్దగా చదువుకునేవాడిని కాదు. ఐఏఎస్ చదివేంత ఓపిక నాకు లేదు. ఏం చేయాలని ఆలోచిస్తున్న సమయంలో, రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నాను. ఈ నిర్ణయాన్ని ఆయనే అన్ని విధాలా ప్రోత్సహించారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. ఆ తర్వాత రెండేళ్లకే మంత్రినయ్యాను. ఈ స్థాయికి వచ్చానంటే ఆరోజు ఆయన అందించిన ప్రోత్సాహమే కారణం" అని వివరించారు.

ఉపాధ్యాయులకు సీఎం సూచనలు

ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు చంద్రబాబు పలు సూచనలు చేశారు.




"కొంతమంది ప్రోత్సాహం అందిస్తే ఆకాశమే హద్దుగా ఎదిగే అవకాశం ఉంటుంది. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించాల్సిన బాధ్యత మీపై ఉంది. ఒకరు గణితంలో, మరొకరు సైన్స్‌లో ప్రతిభావంతులుగా ఉంటారు. వారిలోని ఆ ప్రత్యేకతలను మీరు గుర్తించి బయటకు తీసుకురాగలిగితే వారికి అద్భుతమైన భవిష్యత్తు ఉంటుంది" అని అన్నారు.

ప్రస్తుత ప్రపంచానికి కావాల్సింది హార్డ్ వర్క్ కాదని, స్మార్ట్ వర్క్ అని ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన ఆశయమని, ఆ శక్తిని వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు.

# బతుకమ్మ కుంటకు హైడ్రా పునరుజ్జీవం.పిక్నిక్ స్పాట్‌గా మారిన చెరువు నేడు సీఎం చేతుల మీదుగా ప్రారంభం

**బాగ్అంబర్‌పేటలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన బతుకమ్మ కుంట**
**నేటి సాయంత్రం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**రూ.7.15 కోట్లతో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**
**వాకింగ్ ట్రాక్, బోటింగ్ సౌకర్యాలతో పర్యాటక ప్రాంతంగా మార్పు**
**కబ్జాల నుంచి రక్షించి.. కోర్టులోనూ గెలిచిన ప్రభుత్వం**
**ప్రారంభోత్సవం సందర్భంగా బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు**




హైదరాబాద్ నివాన్ న్యూన్ సెప్టెంబర్ 26 బాగ్అంబర్‌పేటలో సరికొత్త అందాలు సంతరించుకున్న బతుకమ్మ కుంట నేడు ప్రజలకు అందుబాటులోకి రానుంది. కబ్జాలతో కుచించుకుపోయి, రూపురేఖలు కోల్పోయిన ఈ కుంటను హెచ్ఎండీఏ రూ.7.15 కోట్ల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దింది. ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్న బతుకమ్మ కుంటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి సాయంత్రం 6 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఒకప్పుడు ఈ కుంట జలకళతో విలసిల్లేది. 1962-63 నాటి ప్రభుత్వ రికార్డుల ప్రకారం, బాగ్అంబర్‌పేటలోని సర్వే నంబర్ 563లో బతుకమ్మ కుంట 14.06 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం 16.13 ఎకరాలుగా ఉండేది. అయితే, కాలక్రమేణా ఆక్రమణల బారిన పడి కేవలం 5.15 ఎకరాలకు పరిమితమైంది. పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయి తన ఉనికినే కోల్పోయే స్థితికి చేరింది. మిగిలిన భూమిపై కూడా కొందరు ప్రైవేటు వ్యక్తులు తమదేనంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రభుత్వ రికార్డులు, ఆధారాలను పరిశీలించిన కోర్టు, ఆ భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పుతో మార్గం సుగమం కావడంతో హెచ్ఎండీఏ పునరుద్ధరణ పనులు చేపట్టింది. నేడు ఈ కుంట ఓ పర్యాటక ప్రాంతంగా మారింది. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆటస్థలం, ఆహ్లాదంగా గడిపేందుకు అనువుగా కుర్చీలు ఏర్పాటు చేశారు.

తాజాగా సందర్శకుల కోసం బోటింగ్ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు. ప్రారంభోత్సవం సందర్భంగా అధికారులు అక్కడ బతుకమ్మ వేడుకలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన ఓ నీటి వనరు, ప్రభుత్వ చొరవతో తిరిగి జీవం పోసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.